క్లుప్తంగా

రైతులకు మినుములు పంపిణీ



గట్టు: జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా శుక్రవారం మండలంలోని పెంచికల పాడు గ్రామ రైతులకు ఉచితంగా మినుములను ఏఈఓ అలివేలు పంపిణీ చేశారు. రైతు వేదిక దగ్గర ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఒక రైతుకు ఒక మినుముల ప్యాకెట్‌ను ఉచితంగా అందజేశారు. రైతులు వీటిని పొలాల్లో విత్తుకోవాలని కోరారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హలీంపాషా, రైతులు ఆంజనేయులు, అన్వర్, రాము, నర్సింహులు, దేవన్న తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో జీతాలు అందక అవస్థలు



అయిజ: పారిశుద్ధ్య కార్మికులకు సకాలంలో జీతాలు అందక అవస్థలు పడుతున్నారని బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యవర్గ సభ్యుడు మాదన్న అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సాయిప్రకాష్‌కు బీజేపీ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాదన్న మాట్లాడుతూ కార్మికులు నిత్యవసర వస్తువులు కొనుగోలు చేసుకోలేని దుస్థితి ఏర్పడిందని వివరించారు. సకాలంలో జీతాలు చెల్లించి, వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో శేఖర్, ఆంజనేయులు, ప్రతాప్‌గౌడ్, లక్ష్మణ్, భీమన్న, వినోద్, కృష్ణ, రమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రదానం



శాంతినగర్: ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బీఆర్‌ఎస్వీ జోగుళాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్ పల్లయ్య శుక్రవారం బహుమతులు ప్రదానం చేశారు. వడ్డేపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

జన చైతన్య యాత్ర వాల్ పోస్టర్ విడుదల



ధరూరు: మండల కేంద్రంలోని వైఎస్సార్ చౌరస్తాలో అఖిల భారత కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం జన చైతన్య యాత్ర వాల్ పోస్టర్‌ను సీఐటీయూ, హమాలీ సంఘం నాయకులు విడుదల చేశారు. కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు నర్సింహులు, దేవదాసు, ఆంజనేయులు, ప్రవీణ్, రిక్షా దేవన్న, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠ



శాంతినగర్: వడ్డేపల్లి మండలంలోని కొంకలలో గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన శుక్రవారం వైభవంగా నిర్వహించారు. తొమ్మిది గ్రామ దేవతలతోపాటు వీరభద్రస్వామి, నాగమయ్య, ఆంజనేయస్వామివారి విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా యంత్ర ప్రతిష్ఠాపన, పూర్ణాహుతి కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో పురోహితులు దక్షిణామూర్తి, అడివిస్వామి, గ్రామ పెద్దలు రవిరెడ్డి, ఎనుముల నాగరాజు, పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు సరికాదు

రాజోళి: ప్రశ్నించే గొంతుకలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం అరెస్టులు చేస్తుందని మండలంలోని తూర్పుగార్లపాడుకు చెందిన యువకుడు నాగేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన తహసీల్దార్ జోషి శ్రీనివాస్ శర్మకు ఆయన వినతిపత్రం అందజేశారు. తీన్మార్ మల్లన్నను అక్రమంగా అరెస్టు చేశారని వెంటనే విడుదల చేయాలని కోరారు.



అలంపూర్‌లో ఉత్తమ పంచాయతీ సర్పంచ్‌లకు సన్మానం



అయిజలో..

‘ఉత్తమ పంచాయతీ’ అవార్డులు

జిల్లా వ్యాప్తంగా ఉత్తమ పంచాయతీలకు శుక్రవారం అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచ్‌లను, అధికారులను సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. అలంపూర్‌లో మహిళా సమాఖ్య భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీఓ చంద్రకళ, మిషన్ భగీరథ ఏఈ రాజశేఖర్, సూపరింటెండెంట్ రాజు, ఏఓ అనితలు హాజరై ఆయా గ్రామాల సర్పంచ్‌లకు అవార్డులు ప్రదానం చేశారు. ఉండవెల్లి, అయిజ, గట్టు, ఇటిక్యాల, ధరూరు మండల కేంద్రాలలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశం మందిరంలో, రాజోళిలో ఎమ్మార్సీ భవనం, కేటీదొడ్డి, మల్దకల్‌లో రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీపీలు, ఎంపీడీలు సర్పంచులకు అవార్డులు అందజేసి ప్రశంసాపత్రంతో సన్మానించారు.

–సాక్షి, నెట్‌వర్క్



ఉండవెల్లిలో ఎంపీడీఓ కార్యాలయంలో ..



ఎర్రవల్లిచౌరస్తా ఇటిక్యాలలో..



మల్దకల్‌లో ప్రశంసాపత్రాలు అందుకున్న సర్పంచ్‌లు



అవార్డు అందుకుంటున్న గట్టు సర్పంచ్



రాజోళిలో ప్రశంసాపత్రాలతో సర్పంచ్‌లు



కేటీదొడ్డిలో..



ధరూరు ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో..

కొనసాగుతున్న కంటి వెలుగు



కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలిస్తున్న దివ్య

ఉండవెల్లి: కంటి వెలుగుపై అందరికి అవగాహన కల్పించాలని జిల్లా కంటి వెలుగు ప్రత్యేక అధికారి డాక్టర్ దివ్య అన్నారు. శుక్రవారం తక్కశిలలో కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలించి, వైద్య సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందజేశారు. గ్రామంలో 127 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు తెలిపారు.

గట్టు: మండలంలోని గొర్లఖాన్‌దొడ్డి, చాగదోన గ్రామాల్లో శుక్రవారం కంటి వెలుగు కొనసాగింది. రెండు గ్రామాల్లో మొత్తం 309 మందికి కంటి పరీక్షలు చేశారు. 20 మందికి రీడింగ్ గ్లాసులను పంపిణీ చేయగా, 16 మందికి అద్దాల కోసం రిఫర్ చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు తిమ్మప్ప, నరేష్, సూపర్‌వైజర్ స్వర్ణలత, ఏఎన్‌ఎం తాహేరా, విఘ్నేశ్వరి, జయమ్మ, ఆశాలు పాల్గొన్నారు.

రేపు ఆత్మీయ సమ్మేళనం

అయిజ: మండలంలోని సంకాపురంలో ఆదివారం ఉదయం 10 గంటలకు బీఆర్‌ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ నాయకుడు సంకాపురం రాముడు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జెడ్పీ చైర్మన్లు హాజరవుతారని తెలిపారు. ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరై సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

క్షయ వ్యాధిని నిర్మూలిద్దాం



మానవపాడులో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది, విద్యార్థులు

అయిజ: మండలంలోని యాపదిన్నె ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం నిర్వహించారు. పల్లె దవాఖాన వైద్యురాలు భారతి హాజరై మాట్లాడారు. క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. క్షయ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ విన్సెంట్, ఎంపీటీసీ నిర్మల, హెచ్‌ఎం శివశంకర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మానవపాడు: ప్రతి ఒక్కరికీ క్షయ వ్యాధిపై అవగాహన ఉండాలని డాక్టర్ రిజ్వానా అన్నారు. శుక్రవారం ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీరామ, సంధ్య, పరిమిలా, అనూష, మబి, తిరుమలరావు, దేవమ్మ, సోని, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

ఉండవెల్లి: మండల కేంద్రంలోని ఉప కేంద్రంలో ఏఎన్‌ఎం వినోదినికి జిల్లా స్థాయిలో క్షయ డేలో భాగంగా ప్రశంసా పత్రం అందుకున్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అధికారులు ఏఎన్‌ఎంను సత్కరించారు. ఏఎన్‌ఎంతో పాటు వారి టీం సభ్యులు ఉత్తమ సేవలు అందించడంతో అధికారులు గుర్తించి అభినందించారు. ప్రపంచ క్షయ డే సందర్భంగా మండలంలోని తక్కశిలలో ఎంపీపీ బీసమ్మ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

అనుమతి మేరకే ఇసుక తరలించాలి



రాజోళి: అనుమతి మేరకే ఇసుక తరలించాలని తహసీల్దార్ జోషి శ్రీనివాస్ శర్మ అన్నారు. శుక్రవారం మండలంలోని తుంగభద్ర నది నుంచి ఇసుకను తీసుకెళ్తున్న ట్రాక్టర్లను నిలిపి అనుమతి పత్రాలను ఆయన పరిశీలించారు. ఎక్కువగా నింపిన ఇసుకను డంప్ చేయించారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మహాధర్నాకు తరలిరండి

శాంతినగర్: హైదరాబాద్‌లోని ఇందిరాపార్కులో శనివారం నిర్వహించనున్న నిరుద్యోగ మహాధర్నాకు వడ్డేపల్లి మున్సిపాలిటీ నుంచి నిరుద్యోగులు తరలిరావాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు రామకృష్ణ నాయుడు కోరారు. శుక్రవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టీఎస్‌పీఎస్సీ పరీక్ష పేపర్ లీక్‌పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ నిరుద్యోగ మహాధర్నా చేపడుతున్నారన్నాని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

ముస్లింల సంక్షేమానికి ప్రాధాన్యం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అబ్రహం

అలంపూర్: ముస్లిం సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ వీఎం అబ్రహం అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీలోని షాదీఖాన భవనంలో నిర్వహించిన ముస్లిం మైనార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. షాదీఖాన భవన నిర్మాణానికి రూ.30 లక్షలు, ఈద్గా ప్రహరీకి రూ. 20 లక్షలు మంజూరు చేశామన్నారు. మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం నిరంతరం తోడ్పాటును అందిస్తోందన్నారు. అనంతరం ముస్లింలు ఎమ్మెల్యేను గజమాలతో సత్కరించారు.

పౌష్టికాహారంతో చిన్నారుల ఎదుగుదల

రాజోళి: పౌష్టికాహారంతో చిన్నారులకు సక్రమంగా ఎదుగుదల ఉంటుందని ఎంవీ ఫౌండేషన్ నేషనల్ కన్వీనర్ వెంకట్ రెడ్డి అన్నారు. మండలంలోని ముండ్లదిన్నెలో ఆయన పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, పాఠశాల సిబ్బంది, విద్యాకమిటీ సభ్యులతో మాట్లాడారు. పాఠశాల సమావేశాలు, విద్యా బోధనపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరీక్షించారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ పెద్దింటి నాగేష్, హెచ్‌ఎం నస్రీన్, ఉప సర్పంచ్ శివశంకర్, ఎంపీటీసీ శారద విద్యా కమిటీ సభ్యులు, గ్రామస్తులు, ఎంవీ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



విద్యా సామర్థ్యాన్ని పరీక్షిస్తున్న వెంకట్ రెడ్డి

నియంతృత్వ విధానాలను వ్యతిరేకిద్దాం

గద్వాల అర్బన్: చిన్నోనిపల్లి రిజర్వాయర్‌ను రద్దు చేసి రైతులకు న్యాయం చేయాలని అఖిల పక్ష నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని టీఎన్‌జీఓ భవనంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. రిజర్వాయర్ నిర్మాణం కోసం రైతులను నిర్బంధించడం అన్యాయమన్నారు. ప్రభుత్వ నియంతృత్వ విధానాలను ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. అనంతరం రిజర్వాయర్ రద్దుకు ఉద్యమ కార్యచరణను రూపొందించారు. సమావేశంలో అఖిలపక్షం, రైతుల సంఘాలు, వివిధ సంఘాల అతికూర్ రహ్మాన్, అలూరు ప్రకాష్ గౌడ్, వెంకటస్వామి, ఆంజనేయులు, నాగర్‌దొడ్డి వెంకట్రాములు, మున్నా భాష, కేశవరావు, టీజీ రాజు, వీవీ నర్సింహ్మ, మోహన్, గోపాల్, రామిరెడ్డి పాల్గొన్నారు.

కూలీల సమస్యలు పరిష్కరించాలి

అయిజ: వ్యవసాయ, అనుబంధ రంగ మహిళా కూలీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని టీవీవీయూ (తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్) జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి లావణ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో అధికారిణి లక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ అసంఘటిత కార్మిక సామాజిక భద్రత కోడ్‌లో వ్యవసాయ కార్మికులు, వృత్తిదారులను చేర్చాలని తెలిపారు. మహిళల ప్రసూతి ప్రయోజనం నెలకు రూ. 10 వేలు చొప్పున ఆరు నెలలకు రూ. 60 వేలు ఇవ్వాలని కోరారు. సహజ, ప్రమాద మరణాలకు రూ. 5 లక్షలు ఇవ్వాలని విన్నవించారు. కార్యక్రమంలో చిట్టెమ్మ, భీమేశ్వరి, మౌనిక, మహేశ్వరి, హనుమక్క, నర్సమ్మ, లక్ష్మి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న మహిళలు

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



రైతు సంబరాలను ప్రారంభిస్తున్న ఎంపీపీ

గట్టు: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని గొర్లఖాన్‌దొడ్డిలో తిక్కతాత జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన రైతు సంబరాలను సర్పంచ్ శంకరమ్మతో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఉచిత కరెంట్, రైతు బంధు, రైతు బీమా పథకాలను అమలు చేస్తుందని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బోజ్జయ్యనాయుడు, మాజీ ఎంపీటీసీ వెంకటన్నగౌడ్, నారాయణ, సుధాకర్‌గౌడు, భీంరెడ్డి పాల్గొన్నారు.

కల్యాణ మండపం నిర్మాణానికి భూమి పూజ

మల్దకల్: ఆదిశిలా క్షేత్రం స్వయంభూ లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయ సమీపంలో కల్యాణ మండపం నిర్మాణానికి శుక్రవారం భక్తుడు అరవింద రావు కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో వేదపండితులు రమేషాచారి, మధుసూదనాచారిలు భూమి పూజ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు, ఈఓ సత్యచ్చంద్రారెడ్డి, అర్చకులు దీరేంద్రదాస్, రవిచారి, మురళీ, మధుసూదన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, నాగరాజుశర్మ, చంద్రశేఖర్‌రావు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న వేద పండితులు

మండల కేంద్రానికి చేరిన యూనిఫాం క్లాత్

కేటీదొడ్డి: వచ్చే విద్యాసంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి యూనిఫాం క్లాత్ మండల కేంద్రానికి చేరిందని శుక్రవారం మండల విద్యాధికారి సురేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో పాఠశాలలకు పంపిణీ చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీఆర్‌పీలు యుగంధర్, పాపయ్య, శ్రీనివాసులు, కో–ఆర్డినేటర్లు శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



యూనిఫాం క్లాత్‌ను పరిశీలిస్తున్న అధికారులు

విద్యతోనే బంగారు భవిష్యత్

ఎర్రవల్లిచౌరస్తా: విద్యతోనే బంగారు భవిష్యత్ ఉంటుందని ఎంవీఎఫ్ జాతీయ కన్వీనర్ వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఇటిక్యాల మండలంలోని ఎర్రవల్లి చౌరస్తాలో అర్బన్ గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరుశాతంతో పాటు పాఠశాలలోని వసతులను పరిశీలించి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో ఆరోగ్య సంరక్షణ కోసం ఒక నర్సు ఏర్పాటు, పాఠశాలను పదో తరగతి వరకు అప్‌గ్రేడ్‌కోసం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమయ్యే వసతులను కల్పించేందుకు కృషి చేస్తానన్నారు. పాఠశాలలో నెలకొన్న పలు సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయన దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి శేషన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

పఠన శక్తితో విద్యా సామర్థ్యాలు మెరుగు

గద్వాల న్యూటౌన్: విద్యార్థుల్లో పఠనశక్తి పెంచేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యా సమన్వయ అధికారి ఏస్తేర్ రాణి ఉపాధ్యాయులకు సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని అభ్యసన ఉన్నత పాఠశాలలో రెండో విడత లైబ్రరీ కార్నర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. విద్యార్థుల్లో పఠన శక్తి పెంచడం ద్వార వారిలో విద్యా సామర్థ్యాలను సులువుగా సాధించవచ్చన్నారు. రూమ్ టు రీడ్, నేషనల్ బుక్ ట్రస్ట్ వారు 259 పుస్తకాలు అందజేశారని పేర్కొన్నారు. వీటిని ఆయా మండల కేంద్రాలకు పంపించామన్నారు. పుస్తకాలు భద్రపరచడానికి ర్యాకులను త్వరలోనే పంపిణీ చేస్తామని వివరించారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు షెహ్లావళి, రాఘవేంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రక్తదాతకు అభినందన

శాంతినగర్: వడ్డేపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామచంద్రానగర్‌కు చెందిన లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతోంది. రక్తం ఎక్కించాలని వైద్యులు బాధితురాలికి సూచించారు. విషయం తెలుసుకున్న రమేష్ రక్తదానం చేసి ప్రాణాల నుంచి కాపాడాడు. దీంతో రక్తదాతను గ్రామస్తులు అభినందించారు.

పూర్వ విద్యార్థుల ఆర్థికసాయం



చెక్కును అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

ఉండవెల్లి: మండలంలోని తక్కశిలలో గ్రామానికి చెందిన ఎల్లప్ప ఇటీవలన అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న 1996–97 పూర్వ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కలిసి రూ.లక్ష సమకూర్చారు. ఈ మేరకు శుక్రవారం ఎల్లప్ప కుమార్తె తేజశ్రీ ఖాతాలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. దీనికి సంబంధించిన చెక్కును తేజశ్రీకి అందజేశారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, రాజశేఖర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, తిమ్మప్ప, అశోక్, పాపన్న, తదితరులు పాల్గొన్నారు.

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలంలోని కొండేరు గ్రామానికి చెందిన తెలుగు రౌడీ బీసన్న అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోతురాజు శంకరమ్మ సేవాదళం సభ్యులు శుక్రవారం గ్రామానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ట్రస్టు ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు రూ. 5000 ఆర్థికసాయం అందించారు.

తెలుగు క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న తహసీల్దార్

ఎర్రవల్లిచౌరస్తా: ఇటిక్యాల మండలంలో త్రైత సిద్ధాంతం ఆధ్వర్యంలో శుక్రవారం ఉగాది తెలుగు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో తహసీల్దార్ సుబ్రమణ్యం, ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ రాఘవ తెలుగు క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రభోద సేవా సమితి సభ్యులు హుజూర్, వెంకటేష్ ఉన్నారు.

ఆధ్యాత్మికతతో ప్రశాంతత

మల్దకల్: ఆధ్యాత్మికతతో ప్రశాంతత కలుగుతుందని త్రైతసిద్ధాంతం ప్రభోద సేవాసమితి గద్వాల కమిటీ అధ్యక్షుడు తాన్యానాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో త్రైతసిద్ధాంత తెలుగు క్యాలెండర్‌ను వైస్ ఎంపీపీ పెద్దవీరన్న, సర్పంచులు ప్రతాప్, వీరేష్, రాముడు ఆధ్వర్యంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాన్యానాయక్ మాట్లాడుతూ పతి ఒక్కరూ భక్తి మార్గం అలవర్చుకోవాలని కోరారు. భగవద్గీత ద్వారా జీవనశైలిలో మార్పులు వస్తాయన్నారు. భగవద్గీతలోని పురుషోత్తమ ప్రాప్తియోగ అధ్యాయనంలో శ్లోకాలు త్రైతసిద్ధాంతానికి ఆధారమన్నారు. కార్యక్రమంలో సభ్యులు రాజేష్, చౌహాన్, నిఖిల్, చిట్టి, సౌమ్య తదితరులు తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న వైస్ ఎంపీపీ వీరన్న